

94 శాతం పింఛన్ల పంపిణీ

కడప ఎన్టీఆర్ సర్కిల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్‌భరోసా పింఛన్ల పంపిణీలో జిల్లా 94 శాతం ప్రగతి సాధించింది. వివిధ రకాల పింఛన్లకు సంబంధించి 2,56,817 మందికి రూ.111,45,64,500 నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఉదయం నుంచే సచివాలయ సిబ్బంది పింఛన్ల పంపిణీ మొదలుపెట్టారు. సాయంత్రానికి 2,39,495 మందికి పింఛన్లు అందించారు. మరో 17,322 మందికి పింఛన్లు అందజేయాల్సి ఉందని డీఆర్‌డీఏ పీడీ వీణా వెంకటేశ్వర ప్రసాద్ పేర్కొన్నారు.

జయములీయవే.. విజయదుర్గా



దేవునికడపలో చిన్నశేష వాహనంపై దర్శనమిస్తున్న గోవిందుడు



లలితా పంచాయతన దేవాలయంలో మహిషాసురమర్దినిదేవి అలంకారంలో అమ్మవారు



కడప కల్చరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 10వ రోజైన బుధవారం జిల్లా వ్యాప్తంగా అన్ని అమ్మవారి ఆలయాల్లో వేడుకలు వైభవంగా నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం కుటుంబ సమేతంగా ప్రజలు తరలిరావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవారు పలు రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. కడప నగరంలోని బిల్టప్ సమీపంలో ఉన్న విజయదుర్గాదేవి ఆలయంలో అమ్మవారు విజయదుర్గాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. గురువారం విజయదశమి సందర్భంగా అమ్మవారికి విశేషాభిషేకం, చండీహోమం, మహాపూర్ణాహుతి, సాయంత్రం 4గంటలకు శమీదర్శనం అనంతరం నగరోత్సవం నిర్వహించనున్నారు. అమ్మవారిశాలవీధిలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు వాసవికన్యకాపరమేశ్వరిదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాజరాజేశ్వరిదేవి ఆలయంలో అర్ధనారీశ్వరిదేవిగా, లలితా పంచాయతన దేవాలయంలో మహిషాసురమర్దినిగా, గడ్డిబజారులోని లక్ష్మీసత్యనారాయణస్వామి దేవస్థానంలో అమ్మవారు మోహినీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మముక్కపల్లెలోని చౌడేశ్వరిదేవి దేవస్థానంలో అమ్మవారు రాజరాజేశ్వరిదేవి అలంకారంలో భక్తులను అనుగ్రహించారు. చిన్నచౌక్ వీధిలోని బాలపోలేరమ్మ దేవస్థానంలో అమ్మవారు దుర్గాదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. హనుమప్ప వీధిలో ఉన్న భద్రావతి సమేత భావనారుషి ఆలయంలో అమ్మవారు ప్రత్యంగిరాదేవిగా, భవానీనగర్‌లోని మహారాష్ట్ర మఠం ఆలయంలో అంబాభవానీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. దేవునికడప లక్ష్మీవెంకటేశ్వరుని ఆలయంలో వెంకటేశ్వరుడు చిన్నశేష వాహనంపై భక్తులను కటాక్షించారు.





అమ్మవారిశాలలో వాసవీ కన్యకాపరమేశ్వరిదేవి అలంకారం



నడివీధిగంగమ్మ ఆలయంలో పార్వతీదేవిగా..



విజయదుర్గాదేవి ఆలయంలో విజయదుర్గాదేవి అలంకారం



మహారాష్ట్ర మఠంలో అంబాభవానీదేవి అలంకారం



విజయదుర్గాదేవి ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమం

ప్రజలకు ఎస్పీ శుభాకాంక్షలు



ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

కడప క్రైం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి, మీడియా వారికి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయదశమి వేడుకను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో చేసుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ దసరా పండుగ అందరికీ విజయాలు చేకూర్చాలని, చేపట్టిన ప్రతి కార్యం సఫలీకృతం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల వారు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

పదోన్నతులు కల్పించండి

● పీహెచ్‌సీ వైద్యులు

కడప కలెక్టరేట్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): పాతికేళ్లుగా పీహెచ్‌సీల్లో పనిచేస్తున్న తమకు వెంటనే పదోన్నతులు కల్పించాలని ఏపీ పీహెచ్‌సీ డీప జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర డిమాండ్ చేశారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆసుపత్రుల వైద్యులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ పీహెచ్‌సీల్లో వైద్యులుగా ఉద్యోగాల్లో చేరడమే కానీ పదవీ విరమణ వరకు ఎలాంటి ప్రమోషన్లు కల్పించడం లేదన్నారు. ఇప్పటికే పలుమార్లు ఉన్నతాధికారులను, వైద్యశాఖ మంత్రికి మొరపెట్టుకున్నామని, తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు దశల వారీగా నిరసన చేపడతామన్నారు.

నేను వీఆర్‌కు వెళ్లలేదు

● వన్‌టౌన్ సీఐ రామకృష్ణ

కడప క్రైం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): తాను వీర్‌కు బదిలీ కాలేదని కడప వన్‌టౌన్ సీఐ రామకృష్ణ తెలిపారు. ఆయన బదిలీ అయ్యారంటూ పత్రికల్లో కథనాలు వచ్చిన నేపథ్యంలో తిరిగి సీఐ బుధవారం తన కార్యాలయం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సోషల్ మీడియా కేసుకు సంబంధించి ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక టీంతో వైజాగ్ వెళ్లానని అయితే తాను వీఆర్‌కు బదిలీ అంటూ ప్రచారం సాగిందని అన్నారు. తాను బదిలీ కాలేదన్నారు. కడప ఎమ్మెల్యే మాధవిపై అసభ్య వీడియోను పోస్టు చేశారంటూ ఆమె భర్త, టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి ఫిర్యాదు చేయడంతో అంజద్‌బాషా, అహ్మద్ బాషా, ఖాజాలపై కేసు నమోదు చేసి విచారిస్తున్నామన్నారు.

పోలీసుల అదుపులో ఖాజా?

మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా పీఏ ఖాజాను పోలీసులు హైదరాబాద్‌లో బుధవారం రాత్రి అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కడప ఎమ్మెల్యేపై ఇతను అసభ్యకరమైన వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశం మేరకు ప్రత్యేక బృందం హైదరాబాదుకు వెళ్లి అక్కడ ఖాజాను అదుపులోకి తీసుకుని కడపకు వస్తున్నట్టు తెలిసింది.

తిరుగు ప్రయాణానికి ప్రత్యేక బస్సులు

కడప మారుతీనగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దసరా పర్వదినం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి జిల్లాకు చేరిన ప్రజలు తిరిగి వెళ్లేందుకు కడప రీజియన్ పరిధిలోని ఆరు డిపోల నుంచి 80 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని ఆర్టీసీ కడప రీజియన్ మేనేజర్ గోపాల్‌రెడ్డి తెలిపారు. 4, 5 తేదీల్లో సాధారణ చార్జీలతో ఇవి నడుస్తాయన్నారు. బెంగళూరుకు 35 బస్సులు, హైదరాబాదుకు 25, విజయవాడ 10 బస్సులు, చెన్నైకి 10 బస్సులు ఏర్పాటు చేశామన్నారు.





ఎస్పీని కలిసిన హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాష



పులివెందుల, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఎస్పీ నచికేత్ విశ్వనాథ్‌ను హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాష కలిశారు. ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటి సారి ఆయనను కలిసి శాలువ కప్పి, పుష్ప గుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. తొండూరు మండల ఉపాధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, ఈ కార్యక్రమంలో పులివెందుల మండల ఉపాధ్యక్షులు విశ్వనాథ్‌రెడ్డి ఉన్నారు.

జీఎస్టీ 2.0 సంస్కరణలతో రైతులకు భారీ ప్రయోజనం


● అవగాహన సదస్సులో వ్యవసాయశాఖ, జీఎస్టీ అధికారులు

కడప రూరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా వ్యవసాయ రంగంలో రైతులకు భారీ ప్రయోజనాలు కలగనున్నాయని వ్యవసాయశాఖ సం యుక్త సంచాలకులు బి.చంద్రానాయక్, జీఎస్టీ సంయుక్త కమిషనర్ సుమతి పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణలపై వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం అన్ని మండలాల్లో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఇందులో భాగంగా కడప నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో జీఎస్టీ సంయుక్త కమిషనర్ మాట్లాడుతూ జీఎస్టీ 2.0 సంస్కరణలలో భాగంగా ట్రాక్ట ర్లు, హార్వెస్టింగ్ యంత్రాలు, ఇతర వ్యవసాయ యంత్రాలపై 18 శాతం నుంచి 5 శాతానికి, ఎరువులు పురుగు మందులు, బయో పెస్టిసైడ్స్‌పై 12 శాతం నుంచి 5 శాతానికి పన్ను తగ్గించడం జరిగిందన్నారు. ఏపీఎంఐపీ పీడీ మాట్లాడుతూ నీటిపారుదల పరికరాలైన స్ప్రింక్లర్లు బిందు సేద్యం పరికరాలు, ఇతర నీటిపారుదల పంపులపై జీఎస్టీ 12 శాతం నుంచి 5 శాతం వరకు పన్ను తగ్గించారన్నారు.కాగా బయో-ఎరువులు, స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాల ప్రదర్శన రైతులను ఆకట్టుకుంది. వ్యవసాయ అనుబంధశాఖల జిల్లా అధికారులు, ఏడీఏలు, రైతులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు, వృద్ధుల పోషణను విస్మరిస్తే జైలుశిక్ష


● సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబాఫక్రుద్దీన్

కడప రూరల్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు, వృద్ధుల పోషణను విస్మరిస్తే వృద్ధుల సంక్షేమ చట్టం 2007 ప్రకారం శిక్షార్హులవుతారని డీఎల్ఎస్ఏ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబాపక్రుద్దీన్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయసేవాసదన్‌లో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా జడ్జి మాట్లాడుతూ 1984లో మొదటిసారి వృద్ధుల గురించి అంతర్జాతీయ సదస్సు నిర్వహించిందన్నారు. సీనియర్ సిటిజన్ అనే పదం కూడా ఇదే సదస్సులో మొదటిసారిగా వచ్చిందన్నారు. ఆ తరువాత 1991 అక్టోబర్ 1న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహిస్తూ వస్తున్నారన్నారు. వృద్ధుల సహకారాన్ని గుర్తించడానికి, వీరి జీవితాన్ని ప్రభావితం చేసే సమస్యలను పరిశీలించడానికి ఏటా ఈ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం 2007 వృద్ధు లకు రక్షణగా ఉంటుందన్నారు. సీనియర్ సిటిజన్లకు, వృద్ధులకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాల ద్వారా వారికి లబ్ధి చేకూరేలా చేయాలన్నారు. లోక్ అదాలత్‌లు, మధ్యవర్తిత్వం ద్వారా సహాయపడాలన్నారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, సీనియర్ సిటిజన్లు తదితరులు పాల్గొన్నారు.





































ఉల్లిరైతులను ఆదుకోవాలి


వీరపునాయునిపల్లె, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉల్లి రైతుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయని, తక్షణం ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీరైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేవిరెడ్డి మల్లికార్జునరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో వేల ఎకరాల్లో ఉల్లిసాట సాగుచేశారన్నారు. అయితే కర్నూలు జిల్లాలో ఉల్లి రైతులకు హెక్టార్‌కు రూ.50వేలు నష్టపరిహారం ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఉల్లి రైతులను ఆదుకోని పక్షంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

కాంగ్రెస్ ఆందోళనలతో బ్రిడ్జీలకు మహర్దశ

కడప కలెక్టరేట్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉన్నప్పటి నుంచే కడప అన్ని రకాలుగా అభివృద్ధి జరిగిందని, వైసీపీ, టీడీపీ చేసింది శూన్యమని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్‌పీర్ అన్నారు. బుధవారం నగరంలో ఇటీవల ఎమ్మెల్యే మాధవి శంఖుస్థాపనలు చేసిన షామిరియా,లా కళాశాలకు వెళ్లే బ్రిడ్జిలను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల సమస్యలను పరిష్కరించండి

కడప సెవెన్ రోడ్స్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో పనిచేస్తున్న వైద్యుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఎం కడపనగర కార్యదర్శి రామమోహన్ అన్నారు. బుధవారం కడప నగరంలోని సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటి సభ్యులు దస్తగిరిరెడ్డి, రామకృష్ణారెడ్డి,నరసింహా పాల్గొన్నారు.





అమ్మవారిశాలలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



రతనాల వెంకటేశ్వరస్వామి ఆలయంలో ముత్యాల అలంకరణలో లలితాదేవి



చెన్నకేశవస్వామి ఆలయంలో ధనలక్ష్మీదేవి అలంకారం



రాజరాజేశ్వరీదేవి ఆలయంలో గాయత్రీదేవి అలంకారం



రతనాల వెంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష్మీవెంకటేశ్వర స్వామి అలంకారం

గాయత్రీదేవి నమోస్తుతే



అమ్మవారిశాలలో గాయత్రీదేవి అలంకారం



చౌడేశ్వరీదేవి ఆలయంలో గాయత్రీదేవి అలంకారం

ప్రొద్దుటూరు టౌన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దసరా ఉత్సవాల్లో భాగంగా 10వ రోజు బుధవారం అమ్మవారు గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిశాల, శివాలయం, ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయం, రాజరాజేశ్వరీదేవి ఆలయం, చౌడేశ్వరీదేవి ఆలయాల్లో గాయత్రీదేవి అలంకారంలో భక్తులను కరుణించారు. చెన్నకేశవస్వామి ఆలయంలో ధనలక్ష్మీదేవి అలంకారం నిర్వహించారు. చివరి రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు ఆలయాలకు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

నేడు తొట్టిమెరవణి

దసరా ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి తొట్టిమెరవణి ప్రారంభం కానుంది. పంచలోహాలతో తయారు చేసిన రథంలో అమ్మవారి శ్రీచక్రం ఏర్పాటు చేస్తారు. ఈ రథం పర్యటించిన ప్రాంతంలో చెడు తొలగిపోయి ప్రజలకు మేలు జరుగుతుందని భక్తుల విశ్వాసం. అమ్మవారిని విజయలక్ష్మీదేవి అలంకారంలో కొలువుదీర్చి తొట్టిమెరవణిని పురవీధుల్లో వైభవంగా నిర్వహిస్తారు. అమ్మవారిశాల నుంచి మెయిన్‌బజార్, పప్పుల బజార్, పుట్టపర్తి సెంటర్‌కు చేరుకుంటుంది. అర్ధరాత్రి పుట్టపర్తి సెంటర్‌లో కళ్లు మిరమిట్లు గొలిపే రంగు రంగుల బాణసంచా పేలుళ్లతో టపాసులు పేలుస్తారు.

శమీదర్శన మహోత్సవం

ప్రొద్దుటూరులో గురువారం మధ్యాహ్నం రెండు గంటల తర్వాత మకర లగ్నంలో అమ్మవారికి శమీ దర్శనం ఊరేగింపు ప్రారంభం కానుంది. అన్ని ఆలయాల అమ్మవార్లను కొర్రపాడు రోడ్డులోని వాసవీ శమీ మండపం వద్దకు తీసుకెళ్లి దర్శనం చేయించనున్నారు. ఈ ఉత్సవాలను తిలకించడానికి లక్షలాది మంది ప్రజలు పట్టణానికి తరలిరానున్నారు.



5న దివ్యాంగ క్రీడాకారులకు ఈత పోటీలు

కడప మారుతీనగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక మున్సిపల్ స్టేడియంలో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈనెల 5న ఆదివారం దివ్యాం గ క్రీడాకారులకు ఈత పోటీలు నిర్వహించనున్నారని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దామోదర్ రెడ్డి వెల్లడించారు. ఆసక్తి గల దివ్యాంగ క్రీడాకారులు ఈనెల 4లోపు నమోదు చేయించుకోవాలన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఈనెల 12న నిర్వహించ నున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఇతర వివరాలకు 9000672017, 6302277551, 9963194010 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

టెంకాయల విక్రయానికి రేపు వేలం

చక్రాయపేట, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): గండి క్షేత్రంలో ఈనెల 3వ తేదీ టెంకాయలు విక్రయించుకునే హక్కు కోసం సీల్డ్ టెండర్లు/ బహిరంగవేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య బుధవా రం ఒక ప్రకటలో తెలిపారు. ఆసక్తి గల వారు రూ.10లక్ష లు డిపాజిట్ నగదుగా కానీ, డీడీ ద్వారా గానీ చెల్లించి టెండర్‌లో పాల్గొనాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

లింగాల, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇప్పట్ల సమీపం లో బుధవారం ద్విచక్రవాహనం, ఐచర్ వాహనం పరస్పరం ఢీకొన డంతో ఎం.జయప్ప (58) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు.. అనంతపురం జిల్లా యల్లనూరు మండ లం శింగవరం గ్రామానికి చెందిన జయప్ప పులివెందుల నుంచి ద్విచక్రవాహనంపై వెళుతున్నాడు. అదే సమయంలో సింహాద్రిపురం మండలం గురిజాల గ్రామం నుంచి పులివెందులకు చీనీకాయల లోడు తో వస్తున్న ఐచర్ వాహనం ఇప్పట్ల సమీపంలో మలుపు వద్దకు రాగానే ఢీకొంది. ఈ ప్రమాదంలో జయప్ప మృతి చెందాడు. ఈ మేర కు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నామని పోలీసులు తెలిపారు.

చెత్త సేకరణ వందశాతం జరగాలి

కమిషనర్ మనోజ్‌రెడ్డి

కడప ఎర్రముక్కపల్లె, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కార్పొరేషన్ పరిధిలో ఇంటింటా చెత్త సేకరణ వందశాతం జరగాలని కమిషనర్ మనోజ్‌రెడ్డి శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం కడప నగరం మార్నింగ్ విజిట్‌లో భాగంగా వెస్ట్‌జోన్‌లో పర్యటించారు. 49,50 డివిజన్‌లను సందర్శించి స్థానికులతో మాట్లాడుతూ రోజువారీగా చెత్త సేకరణపై వివరాలు తెలుసుకున్నారు. స్థానికులు తమ సమస్యలను కమిషనర్‌కు వివరించారు.



నేడు గాంధీజీ జీవిత సందేశంపై

ఛాయాచిత్ర ప్రదర్శన

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి):గాంధీ జయంతిని పురస్కరించుకొని, జన విజ్ఞాన వేదిక, సర్ సీవీ రామన్ సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఐటీఐ సర్కిల్ గాంధీ మండపంలో గురువారం గాంధీజీ జీవిత ఘట్టాలు,జీవిత సందేశం, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయనపాత్ర, వర్తమాన ప్రపంచంలో ఆయన ఆవశ్యకతను ప్రతిబింబించే ఛాయాచిత్ర ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు జేవీవీ జిల్లా అధ్యక్షుడు సమీర్ బాష, సీవీ రామన్ సైన్స్ క్లబ్ కడప డివిజన్ అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసులురెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని,గాంధీజీ సూత్రాలను మరింతగా అవగాహన చేసుకోవాలని కోరారు.

'నా భూమిని ఆక్రమించుకోవాలని బెదిరిస్తున్నారు'

పులివెందుల రూరల్, అక్టోబరు 2 (ఆంధ్రజ్యోతి): తనకు వారసత్వంగా వచ్చిన భూమిని ఆక్రమించుకునేందుకు బెదిరిస్తున్నారని పులివెందుల పట్టణానికి చెందిన జేసీ రామాంజ నేయులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పులివెందుల ఆర్డీఓ చిన్నయ్యను కలిసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలంలోని గుండ్లమడుగు రెవెన్యూ గ్రామంలో సర్వేనెంబర్ 514/3లో 0.32 ఎకరాలు, 515/1లో 1.29ఎక రాలు, 519/3లో 1 ఎకరా మొత్తం 2.61ఎకరాల భూమి ఉందన్నారు. ఈ భూమి తనకు వార సత్వంగా సంక్రమించిందన్నారు. పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామానికి చెందిన నాగులుగాళ్ల సుజాత ఆమె కుటుంబ సభ్యులు ఈ భూమి మాది అని దౌర్జన్యం చేస్తున్నార న్నారు. ఈ విషయంలో రెవెన్యూ అధికా రులు కూడా ఆమెతో చేతులు కలిపారని ఆరోపించారు. తనపై బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ఆ భూమికి సంబంధించిన అన్ని పత్రాలు తన వద్ద ఉన్నాయని.. తనకు న్యాయం చేయాలని కోరారు. ఇందుకు ఆర్డీవో మాట్లాడుతూ విచారణ చేసి న్యాయం చేస్తామని తెలిపారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి

వేంపల్లె, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని పులివెందుల డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ విజయలక్ష్మీ అధికారులకు సూచించారు. వేం పల్లెపంచాయతీ కార్యాలయాన్ని జమ్మలమడుగు డీఎల్‌డీఓ రామంజనేయరెడ్డితో కలిసి బుధవారం తనిఖీ చేశారు.

కరుణించవమ్మా... కనకదుర్గమ్మా..!

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారి ఆలయాల్లో సందడి నెలకొంది. అమ్మవారు పలు రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చి ఆశీస్సులు అందించారు. ఆలయాల నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆ కోవలో అమ్మవారి పలు ఆలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి.

కడప కల్చరల్ (ఆంధ్రజ్యోతి)




కడప అమ్మవారిశాలలో కిటకిటలాడుతున్న భక్తులు, పెండ్లిమర్రి..మహిషాసురమర్దిని అలంకరణలో అమ్మవారు







కడప చౌడేశ్వరిదేవస్థానంలో రాజరాజేశ్వరిదేవి అలంకారంలో అమ్మవారు,లింగాలలో మహిషాసురమర్ధిని అలంకరణలో అమ్మవారు, చెన్నూరు చౌడేశ్వరి ఆలయంలో గజలక్ష్మి అలంకారం, కడప వైఎస్ఆర్ కాలనీ అంకాలమ్మ గుడిలో మహిషాసురమర్ధినిదేవి అలంకారం, కడప విజయదుర్గా ఆలయంలో కలశాలతో వస్తున్న ఆలయ నిర్వాహకుడు దుర్గా ప్రసాద్.

ఆశాలను ప్రభుత్వాలు ఆదుకోవాలి

కడప మారుతీనగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి ఆదుకోవాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు యు.మరియమ్మ, జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ బి.శాంతమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తక్షణం ఆయా డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. ఈ నెల 7 నుంచి జిల్లావ్యాప్తంగాఆశా కార్యకర్తలు ఉద్యమ బాట పట్టాలని పిలుపునిచ్చారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కడప
జిల్లా వార్తలు
7
గురువారం 2 అక్టోబరు 2025

94 శాతం పింఛన్ల పంపిణీ

కడప ఎన్టీఆర్ సర్కిల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్‌భరోసా పింఛన్ల పంపిణీలో జిల్లా 94 శాతం ప్రగతి సాధించింది. వివిధ రకాల పింఛన్లకు సంబంధించి 2,56,817 మందికి రూ.111,45,64,500 నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఉదయం నుంచే సచివాలయ సిబ్బంది పింఛన్ల పంపిణీ మొదలుపెట్టారు. సాయంత్రానికి 2,39,495 మందికి పింఛన్లు అందించారు. మరో 17,322 మందికి పింఛన్లు అందజేయాల్సి ఉందని డీఆర్‌డీఏ పీడీ వీణా వెంకటేశ్వర ప్రసాద్ పేర్కొన్నారు.

జయములీయవే.. విజయదుర్గా


దేవునికడపలో చిన్నశేష వాహనంపై దర్శనమిస్తున్న గోవిందుడు



లలితా పంచాయతన దేవాలయంలో మహిషాసురమర్దినిదేవి అలంకారంలో అమ్మవారు


అమ్మవారిశాలలో వాసవీ కన్యకాపరమేశ్వరిదేవి అలంకారం



కడప కల్చరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 10వ రోజైన బుధవారం జిల్లా వ్యాప్తంగా అన్ని అమ్మవారి ఆలయాల్లో వేడుకలు వైభవంగా నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం కుటుంబ సమేతంగా ప్రజలు తరలిరావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవారు పలు రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. కడప నగరంలోని బిల్టప్ సమీపంలో ఉన్న విజయదుర్గాదేవి ఆలయంలో అమ్మవారు విజయదుర్గాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. గురువారం విజయదశమి సందర్భంగా అమ్మవారికి విశేషాభిషేకం, చండీహోమం, మహాపూర్ణాహుతి, సాయంత్రం 4గంటలకు శమీదర్శనం అనంతరం నగరోత్సవం నిర్వహించనున్నారు. అమ్మవారిశాలవీధిలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు వాసవీకన్యకాపరమేశ్వరిదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాజరాజేశ్వరిదేవి ఆలయంలో అర్ధనారీశ్వరిదేవిగా, లలితా పంచాయతన దేవాలయంలో మహిషాసురమర్దినిగా, గడ్డిబజారులోని లక్ష్మీసత్యనారాయణస్వామి దేవస్థానంలో అమ్మవారు మోహినీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మముక్కపల్లెలోని చౌడేశ్వరిదేవి దేవస్థానంలో అమ్మవారు రాజరాజేశ్వరిదేవి అలంకారంలో భక్తులను అనుగ్రహించారు. చిన్నచౌక్ వీధిలోని బాలపోలేరమ్మ దేవస్థానంలో అమ్మవారు దుర్గాదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. హనుమప్పవీధిలో ఉన్న భద్రావతి సమేత భావనారుషి ఆలయంలో అమ్మవారు ప్రత్యంగిరాదేవిగా, భవానీనగర్‌లోని మహారాష్ట్ర మఠం ఆలయంలో అంబాభవానీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. దేవునికడప లక్ష్మీవెంకటేశ్వరుని ఆలయంలో వెంకటేశ్వరుడు చిన్నశేష వాహనంపై భక్తులను కటాక్షించారు.


నడివీధిగంగమ్మ ఆలయంలో పార్వతీదేవిగా..


విజయదుర్గాదేవి ఆలయంలో విజయదుర్గాదేవి అలంకారం


మహారాష్ట్ర మఠంలో అంబాభవానీదేవి అలంకారం


విజయదుర్గాదేవి ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమం

ప్రజలకు ఎస్పీ శుభాకాంక్షలు

కడప క్రైం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి, మీడియా వారికి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయదశమి వేడుకను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో చేసుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ దసరా పండుగ అందరికీ విజయాలు చేకూర్చాలని, చేపట్టిన ప్రతి కార్యం సఫలీకృతం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల వారు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.



ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

పదోన్నతులు కల్పించండి

● పీహెచ్‌సీ వైద్యులు

కడప కలెక్టరేట్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): పాతికేళ్లుగా పీహెచ్‌సీల్లో పనిచేస్తున్న తమకు వెంటనే పదోన్నతులు కల్పించాలని ఏపీ పీహెచ్‌సీ డీఏ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర డిమాండ్ చేశారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆసుపత్రుల వైద్యులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ పీహెచ్‌సీల్లో వైద్యులుగా ఉద్యోగాల్లో చేరడమే కానీ పదవీ విరమణ వరకు ఎలాంటి ప్రమోషన్లు కల్పించడం లేదన్నారు. ఇప్పటికే పలుమార్లు ఉన్నతాధికారులను, వైద్యశాఖ మంత్రికి మొరపెట్టుకున్నామని, తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు దశల వారీగా నిరసన చేపడతామన్నారు.

నేను వీఆర్‌కు వెళ్లలేదు

● వన్‌టౌన్ సీఐ రామకృష్ణ

కడప క్రైం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): తాను వీర్‌కు బదిలీ కాలేదని కడప వన్‌టౌన్ సీఐ రామకృష్ణ తెలిపారు. ఆయన బదిలీ అయ్యారంటూ పత్రికల్లో కథనాలు వచ్చిన నేపథ్యంలో తిరిగి సీఐ బుధవారం తన కార్యాలయం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సోషల్ మీడియా కేసుకు సంబంధించి ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక టీంతో వైజాగ్ వెళ్లానని అయితే తాను వీఆర్‌కు బదిలీ అంటూ ప్రచారం సాగిందని అన్నారు. తాను బదిలీ కాలేదన్నారు. కడప ఎమ్మెల్యే మాధవిపై అసభ్య వీడియోను పోస్టు చేశారంటూ ఆమె భర్త, టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి ఫిర్యాదు చేయడంతో అంజద్‌బాషా, అహ్మద్ బాషా, ఖాజాలపై కేసు నమోదు చేసి విచారిస్తున్నామన్నారు.

పోలీసుల అదుపులో ఖాజా?

మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా పీఏ ఖాజాను పోలీసులు హైదరాబాద్‌లో బుధవారం రాత్రి అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కడప ఎమ్మెల్యేపై ఇతను అసభ్యకరమైన వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశం మేరకు ప్రత్యేక బృందం హైదరాబాదుకు వెళ్లి అక్కడ ఖాజాను అదుపులోకి తీసుకుని కడపకు వస్తున్నట్టు తెలిసింది.

తిరుగు ప్రయాణానికి ప్రత్యేక బస్సులు

కడప మారుతీనగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దసరా పర్వదినం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి జిల్లాకు చేరిన ప్రజలు తిరిగి వెళ్లేందుకు కడప రీజియన్ పరిధిలోని ఆరు డిపోల నుంచి 80 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని ఆర్టీసీ కడప రీజియన్ మేనేజర్ గోపాల్‌రెడ్డి తెలిపారు. 4, 5 తేదీల్లో సాధారణ చార్జీలతో ఇవి నడుస్తాయన్నారు. బెంగళూరుకు 35 బస్సులు, హైదరాబాదుకు 25, విజయవాడ 10 బస్సులు, చెన్నైకి 10 బస్సులు ఏర్పాటు చేశామన్నారు.

బ్రహ్మంసాగర్ నుంచి నీరు విడుదల



నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్, రితీష్‌రెడ్డి.. కాల్వ ద్వారా పారుతున్న నీరు

బ్రహ్మంగారిమఠం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని రైతన్నలు తమ పంట పొలాలకు నీరు కావాలని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్‌ను కోరగా బుధవారం బ్రహ్మంసాగర్ ప్రాజక్టు నుండి ఎడమ కాల్వకు 700 క్యూసెక్కులు, కుడికాల్వకు 110 క్యూసెక్కుల నీటిని బద్వేలు టీడీపీ ఇన్‌చార్జ్ రితీష్‌రెడ్డితో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ యల్లటూరు సాంబశివారెడ్డి, పోలిరెడ్డి, ఎస్‌ఆర్ శ్రీనువాసులరెడ్డి, పూజా శివా యాదవ్, మేకల సుధాకర్, ప్రాజెక్టు ఏఈఈ నాగేశ్వర్‌రావుయాదవ్ పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరి సన్నిధిలో ఎమ్మెల్యే

వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారిని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్, బద్వేలు టీడీపీ ఇన్‌చార్జ్ రితీష్‌రెడ్డి దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధ్యక్షుడు అయ్యపు వెంకటసురేశ్‌బాబు ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. కార్యక్రమంలో సుంకు సురేశ్, వెంకటేశ్వర్లు, ముచ్చర్ల శేషయ్య పాల్గొన్నారు.

రేపటి నుంచి భూముల రీసర్వే

జమ్మలమడుగు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): భూముల రీసర్వేను ఈనెల 3వ తేదీ నుండి నిర్వహిస్తున్నట్లు జమ్మలమడుగు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారి హరి తెలిపారు. ప్రధానంగా జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ పరిధిలోని దువ్వూరులో చిన్నసింగనపల్లె, ఎద్దజొన్నవరం, జమ్మలమడుగులోని దిగువపట్నం, కొండాపురంలోని కోనవారిపల్లె, ముద్దనూరు వి.రాఘవాపురం, మైలవరం, పెద్దముడియంలోని నాగిరెడ్డిపల్లె, ప్రొద్దుటూరు రాఘవాపురం, గోపవరం, రాజుపాళెంలోని కూలూరు గ్రామాల్లో భూముల రీసర్వే ఉంటుందని, ఆ ప్రాంతాలవారు అధికారులకు హద్దులు చూపించి సర్వే చేయించుకోవాలని సూచించారు. రైతులందరు నోటీసుల మేరకు హాజరై సర్వేకు సహకరించాలని కోరారు.

అంధులకు పించన్ల పంపిణీ

ప్రొద్దుటూరుటౌన్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): అంధులకు గాజులపల్లె పెద్ద సుబ్బమ్మ, గాజులపల్లి పెద్ద సుబ్బయ్య సేవాసంస్థ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.200 వంతున బుధవారం సంస్థ అధ్యక్షుడు గాజులపల్లె రామచంద్రుడు, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి పింఛన్లను అందజేశారు. అలాగే పబ్బతి భారతి, సత్యపెంచలయ్య రూ.100, సాంబశివారెడ్డి రూ.50 వంతున అందజేశారు. కార్యక్రమంలో గురప్ప, మహబూబ్ బాష, శివశంకర్, ఆరవేటి సుబ్బయ్య, సుబ్బరాయుడు, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు కల్పించాలి

పోరుమామిళ్ల, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు కల్పించాలని గ్రామ సచివాలయ ఉద్యోగులు కోరారు. ఈ మేరకు బుధవారం వారు పింఛన్ల పంపిణీ తర్వాత స్థానిక ఎంపీడీవో ఉపేంద్రరెడ్డికి వినతిపత్రం అందించారు. తమకు ఇంటింటి సర్వే నుంచి విముక్తి కల్పించాలని, గ్రామ సచివాలయం నుండి మాత్రమే విధులు నర్వహిస్తామన్నారు. ఆరేళ్ల పూర్తి చేసుకున్న గ్రామ వార్డు ఉద్యోగికి ఏఏఎస్ ద్వారా స్పెషల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఉద్యోగికి మాతృశాఖలో సీనియారిటీ లిస్టు ప్రకారం ప్రమోషన్లు కల్పించాలన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మైదుకూరు రూరల్,అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మైదుకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు కృష్ణమూర్తి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో రైతు పనిముట్లపై జీఎస్టీ తగ్గింపుపై వ్యవసాయశాఖ అధికారులు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయశాఖ అధికారి బాలగంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్‌నాయుడు, నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వార్డుల పునర్విభజనకు ప్రజాభిప్రాయ సేకరణ

జమ్మలమడుగు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు పురపాలక సంఘంలో ఉన్న 20 వార్డులను 25 వార్డులుగా పునర్విభజన చేయడం కోసం డ్రాఫ్ట్ నోటిఫికేషన్ కాపీని ప్రచురించి ప్రజల సలహాలు, సూచనల కొరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల నోటీసు బోర్డులో ఏర్పాటు చేయాలని కమిషనర్ వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నోటిఫికేషన్ కాపీని ఏడు రోజుల పాటు ప్రచురించాలన్నారు.

ఎన్టీఆర్ భరోసాతో పెన్షనర్ల జీవితాల్లో వెలుగులు

● టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి



ఎస్.ఉప్పలపాడులో వంద సంవత్సరాలు దాటిన వృద్ధ మహిళకు పెన్షన్ అందిస్తున్న భూపేశ్‌రెడ్డి

జమ్మలమడుగు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ పించన్ భరోసా వృద్ధులు, వికలాంగులకు, వితంతువుల జీవితాల్లో వెలుగులు పంచుతోందని జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని ఎస్.ఉప్పలపాడు గ్రామంలో భూపేశ్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, గ్రామనాయకులు ఇంటింటికి వెళ్లి పించన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ సింగంరెడ్డి నాగేశ్వరరెడ్డి, సర్పంచ్ దేవి, జనసేన నాయకుడు నల్లంశెట్టి నాగార్జున, టీడీపీ నాయకులు వీరంరెడ్డి, పేటా ఓబుళరెడ్డి, మస్తాన్‌రెడ్డి, రాజుపల్లె మైరెడ్డి శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్యాకింగ్ ప్లాంట్ ప్రారంభం

ఎర్రగుంట్ల, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): జువారి సిమెంట్ కర్మాగారంలో ప్యాకింగ్ ప్లాంట్‌ను టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్ రెడ్డి బుధవారం టీడీపీ మండల ఇన్‌చార్జి మధుసూదన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం కార్మికులతో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జువారి ప్రతినిధులు, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్షకభటులే కీలకం

కొండాపురం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): శాంతి భద్రతల పరిరక్షణలో రక్షకభటులే కీలకమని సీఐ రాజా, ఎస్సై ప్రతాప్‌రెడ్డి తెలిపారు. కొండాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో నూతనంగా ఎంపికైన ఆరుగురు కానిస్టేబుళ్లకు బుధవారం సూచనలు, సలహాలిచ్చారు.



అమ్మవారిశాలలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

గాయత్రీదేవి నమోస్తుతే



రతనాల వెంకటేశ్వరస్వామి ఆలయంలో ముత్యాల అలంకరణలో లలితాదేవి



చెన్నకేశవస్వామి ఆలయంలో ధనలక్ష్మీదేవి అలంకారం



రాజరాజేశ్వరీదేవి ఆలయంలో గాయత్రీదేవి అలంకారం



రతనాల వెంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష్మీవెంకటేశ్వర స్వామి అలంకారం



అమ్మవారిశాలలో గాయత్రీదేవి అలంకారం



చౌడేశ్వరీదేవి ఆలయంలో గాయత్రీదేవి అలంకారం

ప్రొద్దుటూరు టౌన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దసరా ఉత్సవాల్లో భాగంగా 10వ రోజు బుధవారం అమ్మవారు గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిశాల, శివాలయం, ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయం, రాజరాజేశ్వరీదేవి ఆలయం, చౌడేశ్వరీదేవి ఆలయాల్లో గాయత్రీదేవి అలంకారంలో భక్తులను కరుణించారు. చెన్నకేశవస్వామి ఆలయంలో ధనలక్ష్మీదేవి అలంకారం నిర్వహించారు. చివరి రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు ఆలయాలకు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

నేడు తొట్టిమెరవణి

దసరా ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి తొట్టిమెరవణి ప్రారంభం కానుంది. పంచలోహాలతో తయారు చేసిన రథంలో అమ్మవారి శ్రీచక్రం ఏర్పాటు చేస్తారు. ఈ రథం పర్యటించిన ప్రాంతంలో చెడు తొలగిపోయి ప్రజలకు మేలు జరుగుతుందని భక్తుల విశ్వాసం. అమ్మవారిని విజయలక్ష్మీదేవి అలంకారంలో కొలువుదీర్చి తొట్టిమెరవణిని పురవీధుల్లో వైభవంగా నిర్వహిస్తారు. అమ్మవారిశాల నుంచి మెయిన్‌బజార్, పప్పుల బజార్, పుట్టపర్తి సెంటర్‌కు చేరుకుంటుంది. అర్ధరాత్రి పుట్టపర్తి సెంటర్‌లో కళ్లు మిరమిట్లు గొలిపే రంగు రంగుల బాణసంచా పేలుళ్లతో టపాసులు పేలుస్తారు.

శమీదర్శన మహోత్సవం

ప్రొద్దుటూరులో గురువారం మధ్యాహ్నం రెండు గంటల తర్వాత మకర లగ్నంలో అమ్మవారికి శమీ దర్శనం ఊరేగింపు ప్రారంభం కానుంది. అన్ని ఆలయాల అమ్మవార్లను కొర్రపాడు రోడ్డులోని వాసవీ శమీ మండపం వద్దకు తీసుకెళ్లి దర్శనం చేయించనున్నారు. ఈ ఉత్సవాలను తిలకించడానికి లక్షలాది మంది ప్రజలు పట్టణానికి తరలిరానున్నారు.

రైతు సంతోషంతో గ్రామాలు సుభిక్షం



ధరలు తగ్గిన వ్యవసాయ ట్రాక్టర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, వ్యవసాయశాఖ అధికారులు

ప్రొద్దుటూరు రూరల్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన పంటను స్వేచ్ఛగా బయట మార్కెట్‌లో గిట్టుబాటు ధరకు అమ్ముకుని సంతోషంగా ఉన్నప్పుడే గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక మార్కెట్‌యార్డులోని సభాభవనం వద్ద సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగానికి సంబంధించిన ట్రాక్టర్లు, పనిముట్లు, విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు తదితర స్టాళ్లను పరిశీలించారు. మునుపు ఉన్న రేట్లను జీఎస్టీ తగ్గుదలపై వచ్చిన మార్పును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన అవగాహన సదస్సులో మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్నిమారినా రైతన్న పరిస్థితుల్లో మార్పు రాలేదని, ప్రస్తుత సమాజంలో రైతు లేనిదే మనుగడ సాధ్యం కాని పరిస్థితులు ఉన్నప్పటికీ రైతు దయనీయ స్థితిలోనే ఉన్నాడని, అన్నదాతలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. వ్యవసాయ శాఖ ఏడీఏ అనిత మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో జీఎస్టీ తగ్గడం వలన రైతుల పెట్టుబడి భారం తగ్గి ఆదాయం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ వెంకటరామయ్య, ఏవో వరా హరికుమార్, మార్కెట్‌యార్డు వైస్‌ఛైర్మన్ పట్నం లక్ష్మణ్, టీడీపీ నాయకుడు వద్దిబాలుడు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఉపయోగకరంగా జీఎస్టీ తగ్గింపు

చాపాడు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ పరికరాల కొనుగోలుపై ఎన్డీయే ప్రభుత్వం అయిదు శాతానికి జీఎస్టీ తగ్గించిందని, ఇది రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మండల వ్యవసాయాధికారి దేవీపద్మలత, ఏపీఎస్ఐడీసీ డైరెక్టర్ అన్నవరం సుధాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జీఎస్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ట్రాక్టర్లు, టైర్లు, డ్రోన్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు కొనుగోలు చేసేందుకు అవకాశం ఉందన్నారు. జీఎస్టీ తగ్గించడంతో రైతులకు కొనుగోలు శక్తి పెరుగుతుందని, ఆదాయం మిగులుతుందన్నారు. కార్యక్రమంలో కేసీకెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్‌ఛైర్మన్ గురివిరెడ్డి, సహకార సొసైటీ ఛైర్మన్ నరసింహారెడ్డి, మైదుకూరు మార్కెట్‌యార్డు వైస్‌ఛైర్మన్ నాయబ్‌రసూల్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి

ఖాతాదారులు జాగ్రత్తలు పాటించాలి

● ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ వెంకటరమణ

జమ్మలమడుగు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): ఖాతాదారులు బ్యాంకుకు వచ్చినప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ వచ్చిన బ్యాంకు పనులు చూసుకుని జాగ్రత్తగా వెళ్లాలని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ వెంకటరమణ సూచించారు. మైలవరం మండలం దొమ్మరనంద్యాల గ్రామంలోని చౌడేశ్వరీ దేవాలయం ఎదురుగా స్వచ్ఛతాహీసేవా కార్యక్రమం, విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఏపీజీబీ అధికారులు ఖాతాదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ మోసాలపై, పెన్షన్ పథకాల గురించి బుర్రకథ, మ్యాజిక్ షో నిర్వహించి ప్రజలకు అర్థమయ్యేవిధంగా వివరించారు. బ్యాంకులలో డబ్బులు జమ చేసేటప్పుడు, తీసేటప్పుడు, బంగారు రుణాల కోసం వచ్చేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కడప రీజినల్ నోడల్ అధికారి రమేష్, ఫీల్డ్ అధికారి శివనాగిరెడ్డి, కళాజాత బృందం, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపు.. రైతులకు ఎంతో ఉపయోగం



సమావేశంలో మాట్లాడుతున్న జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంటు కమిషనరు

గోపవరం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ యంత్రీకరణ పనిముట్లు, వ్యవసాయ యంత్రాల కొనుగోలుకు జీఎస్టీ తగ్గింపుతో రైతులకు ఎంతో ప్రయోజనమని వ్యవసాయశాఖ ఏడీఏ వెంకటసుబ్బయ్య అన్నారు. స్థానిక గోపవరం మండల పరిధిలోని రైతు సేవా కేంద్రంలో బుధవారం సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయయంత్రాలపై జీఎస్టీపై 12శాతం నుండి 5 శాతానికి తగ్గించడం వల్ల 12 రకాల వస్తువుల ధరలు తగ్గాయన్నారు. కార్యక్రమంలో జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంటు కమిషనరు ఎం.విజయలక్ష్మిదే వి, జీఎస్టీ ఆఫీసరు ప్రవీణ్‌కుమార్, శ్రీనివాసులు, సర్పంచ్ నాగేంద్ర, వ్యవసాయ విస్తరణాధికారి ఓబయ్య, విజయ్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రైతు జీవన ప్రమాణాలు, ఆదాయం పెంచేలా ప్రభుత్వ నిర్ణయం



వ్యవసాయ పరికరాలను పరిశీలిస్తున్న అధికారులు

పోరుమామిళ్ల, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): రైతుల జీవన ప్రమాణాలు, ఆదాయం పెంచే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వ్యవసాయాధికారి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయంలో జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం, అనుబంధ రంగాలు ఉపయోగించే వివిధ రకాల వస్తువుల పనిముట్లపై గతంలో ఉన్న 13 శాతం జీఎస్టీని ప్రస్తుతం ఐదు శాతానికి తగ్గించారని తెలిపారు. ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలు, లోన్లు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్లు, ఆక్వా కల్చర్ పరికరాలు, పాలక్యాన్లు, 12 రకాల బయో పెస్టిసైడ్స్, పంట కోత మిషన్లు తదితర వాటిపై సుమారు 7శాతం జీఎస్టీ తగ్గుతుందని, దీంతో రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందన్నారు. ఎంపీడీవో ఉపేంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం తగ్గిన జీఎస్టీ ప్రకారం కొనుగోలు చేయాలని ఎక్కడైనా సమస్యలున్నట్లయితే జీఎస్టీ అధికారులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షుడు బాషా తదితరులు పాల్గొన్నారు.

దుర్గాంబదేవి ఆలయంలో అన్నదాన మండపం ప్రారంభం

బ్రహ్మంగారిమఠం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పి.కొత్తపల్లె గ్రామంలో వెలసిన కోడూరు దుర్గాంబదేవి ఆలయ ప్రాంగణంలో రూ.30లక్షల వ్యయంతో నిర్మించిన అన్నదాన మండపాన్ని బుధవారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, బద్వేలు ఇన్‌చార్జి రితీష్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ మండపాన్ని కీర్తిశేషులు వెంకటలక్షుమ్మ, ఆమె భర్త బసిరెడ్డి సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు నిర్మించారు. అనంతరం బండలాగుడు పోటీలు నిర్వహించారు. ముందుగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో హోండాషోరూం ఓనరు బసిరెడ్డి రవీంద్రారెడ్డి, బద్వేలు మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ బసిరెడ్డి సుబ్బారెడ్డి, బసిరెడ్డి రామసుబ్బారెడ్డి, బసిరెడ్డి జయరామిరెడ్డి, లక్ష్మీనారాయణమ్మ, వెంకటమ్మ. రేణుక, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ యల్లటూరు సాంబశివారెడ్డి, ఆలయ ఛైర్మన్ దుగ్గిరెడ్డి, రఘునాధరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి బసిరెడ్డి పోలిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



అన్నదాన మండపాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్, రితీష్‌రెడ్డి

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

అట్లూరు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండూరులో వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను బుధవారం టీడీపీ మండల అధ్యక్షుడు పాపుదిప్పు మల్లికార్జునరెడ్డి, మండల సీనియర్ నాయకుడు బోవిళ్ల నందగోపాల్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ రామచంద్రారెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నాగలక్ష్మి, పోలింగ్ బూత్ కన్వీనరు వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు

- వివిధ అలంకారాల్లో దర్శనమిచ్చిన అమ్మవారు



కాశినాయన: ధనలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

బద్వేలుటౌన్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వాసవీకన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో దసరా ఉత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. బుధవారం పట్టణంలోని అమ్మవారిశాలలో కాళికాదేవి అలంకారం నిర్వహించారు. అలాగే కనకదుర్గమ్మ ఆలయంలో ధనలక్ష్మీదేవి అలంకారం, మహాలక్ష్మీదేవి ఆలయంలో సంతానలక్ష్మి, కోదండరామస్వామి ఆలయంలో జగన్మోహినిదేవి, భద్రకాళీసమేత వీరభద్రస్వామి ఆలయంలో చాముండేశ్వరిదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

గాయత్రీదేవి అలంకారంలో..

ఖాజీపేట, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): శ్రీమత్కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో దసరా పండుగ సందర్భంగా బుధవారం గాయత్రీదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

అమ్మవారిశాలలో గజలక్ష్మిదేవి అలంకారం

మైదుకూరు రూరల్,అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): మైదుకూరు అమ్మవారిశాలలో బుధవారం గజలక్ష్మిదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ఉత్సవాలను ఆర్యవైశ్యులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. లక్ష్మీమాధవరాయస్వామి ఆలయంలో మహిషాసురమర్ధిని అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు.

బాలాత్రిపురసుందరీదేవి అలంకారంలో..

పోరుమామిళ్ల, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): దసరా ఉత్సవాల సందర్భంగా పోరుమామిళ్లలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో బుధవారం రాత్రి బాలాత్రిపుర సుందరీదేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

ధనలక్ష్మి అలంకారంలో..

కాశినాయన, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): నర్సాపురం లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలల్లో భాగంగా బుధవారం అమ్మవారు ధనలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రూ.5లక్షల కరెన్సీ నోట్లతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు విశేషంగా తరలివచ్చి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

గజలక్ష్మీదేవి అలంకారంలో..

దువ్వూరు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): దువ్వూరులోని కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో బుధవారం అమ్మవారికి గజలక్ష్మీదేవి అలంకారం నిర్వహించారు. భక్తులు దర్శించుకుని పూజలు చేశారు.

గాయత్రిదేవి అలంకారంలో..

కొండాపురం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలో దేవి నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం మండలంలోని కొండాపురం అమ్మవారిశాలలో గాయత్రిదేవి అలంకారం, దత్తాపురం పెద్దమ్మగుడిలో మహిషాసురమర్దినిదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగులో దసరా శరన్నవరాత్రులు పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని వాసవీకన్యకాపరమేశ్వరీదేవి బుధవారం అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు ఎర్రగుంట్లలో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా బుధవారం వాసవాంబకు గాయత్రీదేవి అలంకారం, అలాగే ఏరువాకగంగమ్మ నిజరూప దర్శనం, చౌడేశ్వరీదేవికి శారదాదేవి అలంకారం నిర్వహించారు. శ్రీమహా అంకమ్మదేవికి లక్ష్మీదేవి అలంకారం, ఐసీయల్‌లోని పార్వతీదేవికి, ఆర్టీపీపీలోని చౌడేశ్వరీదేవికి, ఎర్రగుంట్ల మహేశ్వరనగర్ లోని అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేశారు. సాయంత్రం ప్రత్యేక పూజలతో పాటు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

వైభవంగా శమీ పూజ



ఊరేగింపుగా వస్తున్న వీరబ్రహ్మస్వామి, ఈశ్వరీదేవి అమ్మవారు

బ్రహ్మంగారిమఠం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు పదిరోజుల నుండి కాలజ్ఞాన కర్త పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సన్నిధానం, అలాగే జగన్మాత ఈశ్వరీదేవి సన్నిధానంలో ఘనంగా నిర్వహించారు. పదవరోజు విజయదశమి సందర్భంగా మాతా గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి మనవరాలు ఈశ్వరీదేవి అమ్మవారు శమీపూజ మహోత్సవానికి అంగరంగ వైభవంగా ఆలయ ప్రాంగణం నుండి ఐదురోడ్ల కూడలి వరకు ఊరేగింపుగా వచ్చారు. ఈ శమీపూజ మహోత్సవం వైభవంగా నిర్వహించారు.

సచివాలయ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి



ఎంపీడీవోకు వినతిపత్రం అందిస్తున్న గ్రామ సచివాలయ సిబ్బంది

ప్రొద్దుటూరు రూరల్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): సచివాలయ ఉద్యోగుల మాతృశాఖకు సంబంధించిన విధులు నిర్వహించడమే కాకుండా అదనంగా వలంటీర్ విధులను కూడా నిర్వహిస్తూ మానసిక, శారీరక ఒత్తిడికి గురవుతున్నామని, తమ సమస్యలను పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం సచివాలయ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఎస్‌డబ్ల్యూఎస్ డిపార్టుమెంట్ కేటాయించే డోర్‌టు డోర్ సర్వేలను టార్గెట్లుగా పెట్టి నిరంతర ఒత్తిడికి గురిచేస్తున్నారన్నారు. ఉద్యోగుల సంక్షేమం, పదోన్నతులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలపై సానుకూలంగా ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమ కార్యాచరణలో భాగంగా జేఏసీ తీర్మాణం మేరకు పెన్షన్ల పంపిణీ నిలిపివేయడానికి తమ సమ్మతిని తెలియజేస్తామని తెలిపారు.

ఖాదర్‌హుస్సేన్ మసీదు వద్ద ఉద్రిక్తత

- మసీదు బయట బైఠాయించిన అంజుమన్ కమిటీ సభ్యులు

ప్రొద్దుటూరు టౌన్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): స్థానిక వన్‌టౌన్ పోలీసుస్టేషన్ వెనుకవైపు ఖాదర్‌హుస్సేన్ మసీదులో మసీదు కమిటీ నిర్వాహకులు తాళాలు వేయడంతో అంజుమన్ కమిటీ నిర్వాహకులు మసీదు బయటనే బైఠాయించారు. ఆ వివరాల్లోకి వెళ్లితే.. మసీదు వీధిలోని స్థానికులు మసీదు కమిటీ నిర్వాహకులు ఒంటెద్దు పోకడలు పోతున్నారని, అందరిని కలుపుకుపోవడం లేదని కమిటీలో కుటుంబ సభ్యులను నియమించుకోవడమే కాక నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని అంజుమన్ అహ్లే ఇస్లాం కమిటీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన అంజుమన్ కమిటీ నిర్వాహకులు బుధవారం ఉదయం మసీదులో సమావేశం ఏర్పాటు చేసి కమిటీ, స్థానికుల అభిప్రాయం తెలుసుకుంటామని సమాచారమిచ్చారు. ఈ క్రమంలో ఉదయం వారు మసీదు వద్దకు రాగా మసీదుకు తాళాలు వేసి ఉన్నాయి. దీంతో అంజుమన్ కమిటీ సభ్యులు బయటనే బైటాయించి స్థానికుల అభిప్రాయం తెలుసుకున్నారు. అనంతరం వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వచ్చి అందరికి సర్దిచెప్పి పంపించారు.

'మోదీ వరుస విజయాలు ఓట్ల చోరీ ఫలితమే..'

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): కేంద్రంలో మోదీ వరుస విజయాలు ఓట్ల చోరీ ఫలితమేనని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఇర్ఫాన్‌బాషా అన్నారు. ఈ మేరకు బుధవారం ప్రొద్దుటూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తోందంటే కేవలం ఓట్ల చోరీతోనే అని రాహుల్‌గాంధీ సాక్ష్యాలతో సహా నిరూపించారన్నారు. బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు జరగాలని కాంగ్రెస్ పార్టీ కోరుతోందన్నారు. ఎన్నికలు సరైన విధానంలో జరగనప్పుడు ఇలాంటి పరిణామాలే తలెత్తుతాయని తెలిపారు. ఓట్లు చోరీ జరిగితే ప్రజలకు విలువ, నాయకులకు బాధ్యత ఉండదన్నారు. ఓటు చోరీని ఆపే బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు.



సంతకాల సేకరణ చేస్తున్న ఇర్ఫాన్ బాషా



సమస్యల పరిష్కారం కోసమే సమావేశాలు

● అధికారులపై ఎమ్మెల్యే అసహనం

ప్రొద్దుటూరు రూరల్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): ఒక సమావేశంలో చర్చించిన సమస్య మరో సమావేశం నాటికి పూర్తి కావాలని, అలా కాకుండా కాలయాపన చేయడం సరైంది కాదని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అన్నారు. సమస్యలు పరిష్కారం కానప్పుడు సమావేశాల నిర్వహణకు ఫలితం లేకుండా పోతుందని అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ శేఖర్‌యాదవ్ అధ్యక్షతన మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రతి పంచాయతీలో శ్మశాన వాటికలు ఆక్రమణలకు గురయ్యాయని, మౌలిక వసతులు కరువయ్యాయని ఎన్‌ఆర్‌జీఎస్ నిధులు కేటాయింపు చేసి అభివృద్ధి చేస్తామంటున్నా కనీసం రెవెన్యూ అధికారులు నివేదికలను పూర్తి చేయడంలో అలసత్వం వహిస్తున్నారన్నారు. ఏడాదిగా వివిధ పంచాయతీల ప్రజాప్రతినిధులు పలుమార్లు సమస్యల ప్రస్తావనకు తీసుకొచ్చినా సర్వేలకు నోచుకోని వైనంపై తహసీల్దారు గంగయ్యపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని, యూరియా దారి మళ్లింపు, అదనపు విక్రయాలపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.

ఎంపీపీ, సర్పంచ్ మధ్య వాగ్వాదం

ప్రొద్దుటూరు పట్టణం నుంచి పారే మురుగు, వర్షపునీరు కారణంగా మైదుకూరు రోడ్డులో డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందని, అక్కడ కాలువల వెడల్పు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తెలిపారు. సమస్య పరిష్కారానికి మైదుకూరు రోడ్డు శివారులో మురుగు ప్రవాహానికి అడ్డంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్తు స్తంభాలు తొలగింపునకు లక్షలాది రూపాయలు వ్యయం ఖర్చు అవుతుందని విద్యుత్తు అధికారులు స్పందించడం లేదన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ శేఖర్‌యాదవ్ చేపట్టిన అభివృద్ధి పనుల్లో సరైన ప్రణాళిక లోపించిందని, అందుకే సమస్య పరిష్కారం కాలేదని విమర్శించారు. దీంతో మాటా మాట పెరిగి తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. ఎమ్మెల్యే చొరవతో సద్దుమణిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ జ్ఞానేంద్ర, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.













